## నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

• 150 మంది పోలీసు బలగాలతో బందోబస్తు



కుత్బుల్లాపూర్ చౌరస్తాలో భారీ బందోబస్తులో పోలీసులు

కుత్బుల్లాపూర్,నవంబర్3: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 3న ప్రారంభమైన నామినేషన్ల పర్వం కుత్బుల్లాపూర్‌లో ఒక్కటి కూడా బోనీ కొట్టలేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఉన్న సెంటర్ వద్ద అధికారులు, పోలీస్ విభాగాల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు సెంటర్ వద్ద 144 సెక్షన్‌ను విధించడంతో వంద మీటర్ల దూరంలో బారీకేడ్లు ఏర్పాటు చేసి ఇతరులను లోపలికి అనుమతించలేదు. బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో సెంటర్ వద్ద ఆయా విభాగాలకు చెందిన పోలీసు బలగాలు 150 మంది వరకు బందోబస్తులో ఉన్నారు. ఈ నెల 10 వరకు జరిగే నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఇతర సంఘటనలు చోటు చేసుకోకుండా అన్నీ రకాల సహాయక చర్యలుతో పాటు బందోబస్తును ఏర్పాటు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు, బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్‌లు తెలిపారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,నవంబర్3: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వద్ద నుంచి వచ్చిన పలు సమస్యలను సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే



క్రీడాకారిణి సాయి హన్సిక చక్రతను అభినందిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,నవంబర్3: గత నెల అక్టోబర్ 26 నుండి 31 వరకు ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో జరిగిన వరల్డ్ క్రాస్ బౌ షూటింగ్ ఛాంపియన్‌షిప్-23 క్రీడల్లో అండర్ 18 విభాగంలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన సాయి హన్సిక చక్రత గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలవడంతో క్రీడాకారిణి హన్సికను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని, అందుకు తన ప్రోత్సాహకం ఉంటుందన్నారు.

## చెత్తరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి

దుండిగల్,నవంబర్3: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం చెత్తరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా తగు చర్యలు తీసుకోవాలని మేనేజర్ టీ.నర్సింహులు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లకు, మహిళా గ్రూపు ఆర్పీలకు, జవాన్లకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్బేజ్ ఫ్రీ సిటీపై నడుస్తున్న సర్వేలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో డోర్ టు డోర్ సెగ్రికేషన్, హోం కంపోస్టింగ్, రోడ్ల శుభ్రం, వాటర్ బాడీల వద్ద, ప్రధాన కూడళ్లలో ఏలాంటి చెత్త లేకుండా నిత్యం ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మహిళా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో చేరికలు, ఏకగ్రీవ తీర్మానాలు

జీడిమెట్ల, నవంబర్ 3: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా జోరుగా కాలనీ వాసులు, వివిధ సంఘాల అసోసియేషన్లు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో ఎమ్మెల్యే విజయానికి తమ పూర్తి మద్దతును తెలుపుతూ నెహ్రూనగర్ కాలనీ వాసులు, సేవాలాల్ బంజారా అసోసియేషన్ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, నాయకులు సిద్దిక్, ఫిరోజ్, కిషన్ రావు, మధుమోహన్, అరుణ, హేమలత, సహనాజ్ బేగం, లావణ్య, గాదయ్య, నారాయణ, దశరథ్, నాగేశ్, ప్రశాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

• సుభాష్‌నగర్ డివిజన్ జెకెనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా సుభాష్‌నగర్ డివిజన్ కృష్ణమూర్తినగర్, జెకె.నగర్, శ్రీ సాయి వెంకటాద్రినగర్, కాలనీ వాసులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.

• చింతల్ డివిజన్ పరిధి వివేకానందనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా బేగం మహమ్మద్ రఫీ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరిస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు శ్రీధర్, అరుణ, రాములు యాదవ్, మల్లేశ్, సాంబయ్య, సంతోష్, నవీన్, మధు , యండి వజీర్, మహమ్మద్ రఫీ, టీ.లక్ష్మారెడ్డి, కన్నెకంటి మల్లేశ్, మక్సూద్ అలీ, అశోక్, ప్రభాకర్ గుప్త, విజయలక్ష్మీ, స్వప్న, చందు , యాదగిరి, కె.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరికలు జీడిమెట్ల డివిజన్ పరిధి వివేకానందనగర్ మాజీ అధ్యక్షులు బీజేపీ నాయకులు సత్తయ్య గౌడ్, బీఆర్‌ఎస్ యూత్ నాయకులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వంద మంది యువకులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.


• చింతల్ డివిజన్ పరిధి వివేకానందనగర్ కాలనీలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో కాలనీ కి చెందిన పలువురు యువకులు, మహిళలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో ప్రవీణ్, శ్రీకాంత్, విజయ్, సిద్దార్ట్, అమిత్, దీపక్ గోసామి, మహేష్, మల్లేశ్, నరేందర్, నితిన్ తదితరులున్నారు.

• సుభాష్‌నగర్ డివిజన్ పరిధి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

• సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ నాయక్, జి.షాన్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు స్థానిక నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో 40 మంది మహిళలు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన ప్రతిని అందజేస్తున్న వివిధ కాలనీలవాసులు



చింతల్ డివిజన్ వివేకానంద్‌నగర్‌లో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

## వివేకానంద్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ శుక్రవారం జగద్గిరిగుట్టలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. మైసమ్మనగర్, ఏ, బి పరిధిలో ఇంటింటా తిరిగి కుత్బుల్లాపూర్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుకోవాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్,నవంబర్3

### అక్రమంగా మద్యం

## సరఫరా, నిల్వ చేస్తే చర్యలు తప్పవు

కుత్బుల్లాపూర్,నవంబర్3:ఎన్నికల నిభందనల మేరకు అక్రమంగా మద్యాన్ని సరఫరా చేస్తున్నా, నిల్వ చేసినా, అమ్మకాలు చేసినా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే కుత్బుల్లాపూర్ పరిధిలో అక్రమంగా మద్యం, గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసిన్నట్లు తెలిపారు. బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా కల్తీ మద్యంను అడ్డుకునేందుకు, గుర్తించేందుకు వీఈఆర్‌ఐటీ ఆప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని మద్యం సీసా మూతలపై ఉన్న స్టిక్కర్లపై గల బార్‌కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా అట్టి మద్యం సీసా వివరాలను తెలుసుకోవచ్చునన్నారు. అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న, మద్యం నిల్వ చేసినా, విక్రయించినా వంటి సమాచారం తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 18004252523 నంబర్‌ను సమాచారం ఇవ్వాలని కోరారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోండి

కుత్బుల్లాపూర్,నవంబర్3: దీర్ఘకాలికంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు చేసి పరిష్కరించుకోవాలని కుత్బుల్లాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ డీఈ శ్రీనాథ్‌రెడ్డి కోరారు. విద్యుత్ వినియోగదారుల కార్యక్రమం సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో వినియోగాదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ బి.రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

**విద్యుత్ వినియోగదారుల దినోత్సవానికి విశేష స్పందన ..**

జీడిమెట్ల, నవంబర్ 3: జీడిమెట్ల విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంకు విశేష స్పందన లభించింది. ఈ సదస్సులో 21 మంది విద్యుత్ ఫిర్యాదులు చేయగా 8 సమస్యలను విద్యుత్ అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల విద్యుత్ డీఈ వై.నర్సింహా రెడ్డి, విద్యుత్ ఏడీలు పీ.వీరేశ లింగం, ఎం.బాలకృష్ణ, విద్యుత్ ఏఈలు పి.ప్రసూన, కృష్ణతో పాటు వినియోగదారులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న విద్యుత్ శాఖా అధికారులు



వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు